

పరీక్ష కేంద్రం తనిఖీ

మహబూబ్ నగర్ : ఈ నెల 15 నుండి జిల్లాలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వస్తున్నప్పటికి తక్కిన పరీక్షలు సైతం అలాగే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. ఇంటర్ పరీక్షలలో భాగంగా గురువారం అయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురువారం పరీక్షకు హాజరైన, గైర్హాజరైన విద్యార్థులు తదితర వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ చూపెండెంట్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భగవంతాచారి తో అడిగి తెలుసుకున్నారు.ఇంటర్ పరీక్షలు ఈ నెల 15 నుండి ఏప్రిల్ 4 వరకు జరుగుతుండగా తక్కిన అన్ని రోజుల పరీక్షలను కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని చెప్పారు.కాగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 480 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 449 మంది విద్యార్థులు హాజరయ్యారు. 31 మంది గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్

1

శుక్రవారం 24 మార్చి 2023

నూతన గ్రంథాలయం ప్రారంభం

బాలానగర్ : రాజపూర్ మండల కేంద్రంలోని అగస్త్య విద్యాలయంలో అరబిందో ఫార్మ ఆఫ్ ఫౌండేషన్ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ వారి ఆర్థిక సహాయంతో గురువారం గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అరబిందో ఫార్మా వైస్ చైర్మన్ నిత్యానంద రెడ్డి, డైరెక్టర్ శరత్ చంద్ర రెడ్డిఫండ్ హెడ్ సదానంద రెడ్డిలు లైబ్రరీకి ఆర్థిక సహాయం అందించారు. లైబ్రరీ లో సు మారు 3500 పుస్తకాలు, పోటీ పరీక్షలకు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, కథల పుస్త కాలు సైన్స్ ఫిక్షన్ నాన్ ఫిక్షన్ మొదలైనవి ఉంటాయన్నారు.కార్యక్రమంలో అగస్త్య వాగ్దేవి ఎడ్యుకేషనల్ సోసైటీ అధ్యక్షులు నర్సింగ్ రావు అసోసియేటివ్ ప్రొఫెసర్ డాక్టర్ జగన్,అరబిందో ఫార్మా ప్లాంట్ (పోలేపల్లి) సీనియర్ మేనేజర్, గోవర్ధన్ రావు, గ్రామ సర్పంచ్ బచ్చి రెడ్డి,వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.


శ్రామికులే సంపద సృష్టి కర్తలు..

- సంక్షేమం మత సామరస్యం కోసం పోరాటం
- మార్చర్ల -గద్వాల లైను నెరవేరని కల పాలమూరు రంగారెడ్డికి దక్కని జాతీయ హోదా
- కానరాని కేంద్రీయ విద్యాలయాలు, పారిశ్రామిక వాడల ఏర్పాటు
- సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక ప్రత్యేక కథనం

ఈ దేశ సంపదను సృష్టించేది శ్రామికులే... సర్వహక్కులు వారికే ఉండాలి. కార్పోరేటు శక్తులే సంపద సృష్టి కర్తలన్న మోడి మాటలు చూస్తుంటే వారి పాలన పెట్టుబడిదారులకే కొమ్ము కాస్తుందని మనకు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాకు ఇచ్చిన అనేక వాగ్దానాలు రిక్త హస్తంగా మారాయి. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని అప్పటి కేంద్ర మంత్రి సుష్మస్వరాజ్ నిండు సభలో హామీ ఇచ్చారు. అదీ అమలు కాలేదు.అత్యంత వెనకబడిన ఉమ్మడి పాలమూరు జిల్లాకు ప్రాధాన్యత క్రమంగా కేంద్రీయ విద్యాలయాలు, పారిశ్రామిక కేంద్రాలు ఏర్పాటు చేయకపోగా లైకిక తత్వానికి తిలోధకాలు వదలి ఒకే ప్రజ, ఒకే దేశం అంటూ మత చిచ్చు లేపుతోంది. అందుకే మతోన్మాద కార్పోరేటు విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం)అధ్వర్యంలో జన చైతన్య యాత్ర మొదలు పెట్టారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

బీజేపీ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారు



భారతదేశంలో బీజేపీ ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా లౌకిక తత్వంపై ఎవరైనా సోషల్‌మీడియాలో పోస్టింగులు పెడితే.. ఆర్ఎస్ఎస్‌లు దాడులు చేస్తు న్నారు. అక్షరాస్యతలో అత్యంత బలహీనంగా ఉన్న పాల మూరుకు ప్రత్యేక గ్రాంటు ద్వారా ఫోకస్ పెట్టాల్సి ఉంది. మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తోంది. అందుకే సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర వస్తోంది.

ఎ, రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ఇచ్చిన వాగ్దానాలు అమలు కోసం పట్టుబట్టాలి



కేంద్రంలో అధికారంలో బీజేపీ నాడు ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్కటి అమలు కాలేదు. ముఖ్యంగా అనేక వనరులు ఉన్నా... ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడం లేదు. నల్లమల అటవీ ప్రాంతం ఆసరాగా కాగితం పరిశ్రమ ఏర్పాటు చేయవచ్చు. ఆదిశగా పాలకులు కదలడం లేదు. నల్లమలో నిక్షిప్తమై ఉన్న యూరేనియం తవ్వకాల కోసం నేటికీ పావులు కదుపుతునే ఉన్నారు మార్చాల గద్వాల రైల్వే లైను ఊసే ఎత్తడం లేదు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా అనేది ప్రకటించాల్సి ఉంది.బీజేపీ అవలంబిస్తున్న కార్పోరేటు విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడానికే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర వస్తోంది.

వర్ధం పర్వతాలు,
నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

తెలంగాణ సాగు నీటి వాట తేల్చడం లేదు



ముఖ్యంగా సాగునీటి వాటా విషయంలో కేంద్రం తన వైఖరిని చెప్పడం లేదు. దీంతో కృష్ణానది మీద ఆధారపడి నిర్మించిన ప్రాజెక్టుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. కేంద్రీయ విద్యాలయాలు ఉమ్మడి జిల్లాకు రావడం లేదు. వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఒక విధానం అమలు చేయాల్సి ఉంది. మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడంలోనూ... వివక్ష కొనసాగిస్తున్నారు.కొన్ని శక్తులు నందిపాడు, కోస్గీ, బోగారంలో సాముల మునుగులో దాడలకు పాల్పడుతున్నారు. నల్లధనం వెలికి తీసి రూ. 15 లక్షలు ప్రతి భారతీయుని ఖాతాలో వేస్తామన్నారు. ఈవేవి అమలు కాలేదు. అందుకే జనచైతన్య యాత్రకు ప్రతి ఒకరు మద్దతు పలకాలని కోరుతున్నాం.

గవినోళ్ల వెంకట్‌రాంరెడ్డి,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నారాయణపేట

మతోన్మాద కార్పోరేటు శక్తులకు వ్యతిరేకంగా పోరాడుదాం



కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధా నాలకు వ్యతిరేకంగా మనం పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమయ్యింది. సామా జిక న్యాయం కోసం మనం ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది. మతం పేరుతో ప్రజల మధ్య విద్వేశాలు రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవడానికి కుట్రలు పన్నుతున్నారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసే కుట్రలను మనం తిప్పికొట్టాలి.

ఎ.వెంకటస్వామి,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, గద్వాల

మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ముమ్మరం చేస్తాం



సంక్షేమం మత సామరస్యం, ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం బీజేపీ మతోన్మాద కార్పోరేటు విధానాలకు వ్యతి రేకంగా మనం పోరాటాలు చేయా ల్సి ఉంది. కేంద్రం మత ప్రచారం తప్ప మరోటి అమలు చేయడం లేదు. అందుకే ఈనెల 28 వనపర్తి జిల్లాకు వచ్చే జన చైతన్య యాత్రకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. ఇది ఎన్నికల నినాధంగా మారింది. ఈ రైల్వే మార్గం వస్తే... ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. 2007లో కేంద్రం ఆమోదం పొందింది. ఖర్చు అంచనా రూ.919.78 కోట్లు అని నిర్ధారణ చేశారు. 2010లో కేంద్రం సిఎంకు లేఖ రాసింది. కేంద్రయ రాష్ట్రాలు ఎంత బరించాలో అన్నదానిపై ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు.

ఎండి జబ్బార్,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి

కస్తూర్బా విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

జడ్చర్ల : పట్టణంలోని కస్తూరిబా మైనార్టీ విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య యత్నం చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. విద్యార్థిని పాఠశాల సిబ్బంది కథనం మేరకు వివరంగా ఉన్నాయి... కస్తూర్బా మైనార్టీ విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న మదీహ అనే విద్యార్థిని గురువారం యూనిఫామ్ విషయంలో పక్క విద్యార్థి నీతో చిన్న గొడవ జరిగిందన్నారు. ఇంకో విద్యార్థి యూనిఫామ్ తాను దాచిపెట్టిందని తోటి విద్యార్థులను ఆరోపించడంతో అవమానంగా భావించిన మదిహ బుధవారం రాత్రి 11 గంటల వరకు స్టడీ అవర్స్ తర్వాత వాష్ రూమ్‌కి వెళ్లి అక్కడ ఉన్న ఫినాయిల్ తాగి విరోచనాలు చేసుకోవడంతో తోటి విద్యార్థులు ఏఎస్ఎం మహబూబ్ బేగం దృష్టికి తీసుకురావడంతో బాదేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. విద్యార్థిని ఆరోగ్యం ప్రస్తుతం బాగానే ఉందని చికిత్స జరుగుతున్నందున రెండు రోజుల్లో డిశ్చార్జ్ చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. బాధితురాలికి తల్లిదండ్రులు ఉన్న ఆమెను చూసుకునేందుకు రాకపోవడంతో విద్యాలయ సిబ్బంది ఆమెను చూసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

హన్వాడ : మండలం కేంద్రంలోని చెరువులో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ వ్యక్తి చేపల వేటకై వెళ్లి మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి నాయక్ తెలిపారు.

ఆడకూతురు ఆర్థిక సహాయం

రాజాపూర్ : రాజాపూర్ మండల రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాయి మాసయ్య కూతురు మమత పెండ్లికి 10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ నారాయణ గౌడ్, చెన్నకేశవ గౌడ్, సత్తయ్య, గోపాల్ రెడ్డి, కంచనపల్లి ఆంజనేయులు, టంకరి శ్రీనివాసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

బాలానగర్ : రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ గ్రామ పంచాయతీలో అంజమ్మ తండాలో వెలసిన శ్రీదేవి, భూదేవి. సమేత .వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నిర్వహించనున్నట్లు రాజాపూర్ జెడ్పీటీసీ సభ్యులు మోహన్ నాయక్ తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ఎక్సైజ్ ,ఆబ్కారీ,ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ వైస్ చైర్ప పర్సన్, మహబూబ్‌నగర్ , చించోడ్ అభిమన్యు రెడ్డి, ఎంపీటీసీ దోండ్లపల్లి మన్నె శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు, హాజరుకానున్నట్లు తెలిపారు.

ఆకుకూరలతో ఆరోగ్యం

నవతెలంగాణ- మిడ్జిల్

గర్భవతులు బాలింతలు ఆకుకూరలు గుడ్లు మొలికెత్తిన విత్తనాలను తింటే ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడి టీచర్లు బాలింతలకు గర్భవతులకు అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని లాక్యతాండ ,మసుగుల్లపల్లి, వేముల, వస్పుల గ్రామాలలో పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రంగమ్మ, రాణి ,ఈదమ్మ, స్వరూప, పుష్ప ,బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.

ప్రాణాలను సైతం లెక్కచేయని యోధుడు : మంత్రి



మహబూబ్ నగర్ : దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ఉరి కంబాన్ని ముద్దాడిన మహనీయుడు షహీద్ భగత్‌సింగ్ అని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో... భగత్ సింగ్ 92వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వాతంత్ర్యోద్యమంలో రాజీలేని పోరాటం చేసిన యోధుడు భగత్ సింగ్ అని తెలిపారు. భగత్ సింగ్‌తో పాటు రాజ్ గురు, సుఖ్ దేవ్ దేశం కోసం తమ ప్రాణాలను కూడా తృణ ప్రాయంగా భావించి చిరస్థాయిగా నిలిచిపోయారని మంత్రి వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజు, ప్రధాన కార్యదర్శి వినోద్, పార్టీ నాయకులు నవకాంత్, సుధాకర్, మోసిన్, బాలు ముదిరాజ్, వర్థ భాస్కర్ తదితరులున్నారు.

మహబూబ్ నగర్ : భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు అన్నారు. గురువారం సర్దార్ భగత్ సింగ్ ,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 92వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్‌ను అమలు చేయాలని పి.సురేష్,సి.రాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, టౌన్ సెక్రటరీ కృష్ణ, ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నేతలు రాజశేఖర్ ,సతీష్, వెంకట్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

వీవీ ప్యాట్ ల వివరాల స్కానింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలి



మహబూబ్ నగర్ : వీవీ ప్యాట్లను వివరాలు స్కానింగ్ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జి.రవినాయక్ అధికారులను ఆదేశించారు. గురు వారం ఆయన పాత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును సందర్శించి వివి ప్యాట్‌ల స్కానింగ్ మరియు యూజర్ యాక్సెప్టెన్స్ టెస్ట్ కార్యక్రమాన్ని పరిశీలించారు. వీవీ ఫ్యాట్‌ల స్కానింగ్ అలాగే యూజర్ ఆక్సెప్టెన్స్ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈవీఎం, వివి ఫ్యాట్ స్కానింగ్ ను చేపట్టాలని అక్కడున్న ఎన్నికల విభాగం అధికారులను ,సిబ్బందిని ఆదేశించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి సాయిబాబా,ఎన్నికల విభాగం అధిపతి అఖిల ప్రసన్న అసిస్టెంట్ జాఫర్,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

దళితబంధు దేశవ్యాప్తంగా అమలు చేయాలి : మంత్రి



మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలో ఎస్సీ, ఎస్టీలకు వ్యాపార అవకాశాలు అనే అంశంపై ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి అవగాహన సదస్సులో మంత్రి ప్రసంగించారు.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం అవతరించిందని, రాష్ట్రం ఏర్పడటం వల్లే దళిత బహుజనులకు న్యాయం జరుగుతున్నదని వారు అన్నారు.. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ రంగంలో ఎస్సీ, ఎస్టీలకు వ్యాపార అవకాశాలు కలుగుతున్నాయని తెలిపా. దళిత బహుజనులకు తెలంగాణ రాష్ట్రం, సీఎం కేసీఆర్ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. దళితులు ఆర్థికంగా ఎదిగితే కులవ్యవస్థ నిర్మూలన సాధ్యమన్నారు. దళితబంధు పథకం ద్వారా దళితులకు తెలంగాణ ప్రభుత్వం రూ. 10 లక్షల ఉచిత ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. సొంత తల్లితండ్రులు కూడా ఇంతటి సాయం చేయరని దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ... డిక్కీ జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ నర్రా రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, డిక్కీ జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ నర్రా రవికుమార్, రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కె. రవికుమార్, , సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రణీల్ చందర్, కౌన్సిలర్ జాజిమొగ్గ నర్సింహులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విధులలో చేరిన 25 మంది హెడ్ కానిస్టేబుల్స్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

45 రోజుల సర్వీస్ శిక్షణ పూర్తి చేసుకుని జిల్లాకు తిరిగివచ్చిన 25 మంది సివిల్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ విధులలో చేరారు. గురువారం ఎస్పీ కే నరసింహ తన చాంబర్ నందూ సమావేశమై శిక్షణా తీరు తెన్నులును అడిగి తెలుసుకొని తదుపరి సర్వీసులో నిర్వర్తించవలసిన విధుల గురించి తగిన సలహాలు సూచనలు చేశారు. పోలీస్ శాఖకు మరింత మెరుగైన సేవలను అందించగలరని తెలియజేసారు, అదేవిధంగా వారి ఆరోగ్య విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు, వారందరినీ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మధ్యనే ఉంటా... ప్రజల కోసమే పనిచేస్తా

- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఐక్యత పౌండేషన్ చైర్మన్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ప్రజల సేవ చేయడం కోసమే ఎన్ఆర్ఐగా ఉండి అమెరికా నుండి ఇక్కడికి వచ్చాను.ఎవరెన్ని మాటలన్నా...తాను ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఐక్యత చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు.రెండు నెలల క్రితం వెల్దండ మండలం నెలమలి గుండా తండా వాసులకు తాగునీటి కోసం ఆర్ఓ ప్లాంటు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఉగాది పండగ సంధ్బంగా తండా వాసుల సమక్షంలో ఆయన ప్లాంటును ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కల్మషమైన తాగునీటి వల్లనే 90 శాతం రోగాలు వస్తున్నాయన్నారు. అందుకే ఆర్ఓ ప్లాంటు ద్వారా శుద్ధ నీరు అందించి రోగాల నివారణకు నావంతు కృషి చేస్తున్నాని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన హామీని నెరవేర్చుతానని ఆయన దీమా వ్యక్తం చేశారు.పాలక వర్గాలు విద్య, వైద్యం ఉచితంగా అందించిన నాడే ఆరోగ్యమైన సమాజంతో పాటు విజ్ఞానవంతమైన ప్రజలు ఉంటారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ఈమధ్య కాలంలో భారీ వర్షాల కారణంగా మామిడి, టమాట, బొప్పాయి వంటి పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగ నష్టపోయారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచు బుజ్జి, దేశ్యనాయక్, మాజీ జడ్పీటీసి వెంకట్ నాయక్, పుల్సింగ్, నారాయణ, రాంచందర్, గ్రామస్తులతో పాటు ఐక్యత పౌండేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.



ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన

- శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారి రామ్మోహన్ రెడ్డి

పెబ్బేర్ : మిల్లెట్ల ఆరోగ్య ప్రయోజనాలు, సాగుసుస్థిరతపై అవగాహన కల్పించాలని శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం పెబ్బేరు మండలం రంగాపురం ప్రభుత్వ పాఠశాలలో పోషన్ అభియాన్ లోని పక్వాడా కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లెట్ల ఫుడ్‌పై అవగాహన కల్పించేలా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలన్నారు. మిల్లెట్ల ఆహారంతో ఆరోగ్య ప్రయోజనాలపై గర్భిణులకు ప్రజలకు పక్షం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలను కార్యచరణ ప్రకారం ఆవాసం చేయాలని సూచించారు. మిల్లెట్ పాత్రపై వ్యాసరచన, డ్రాయింగ్ ,న్యూట్రిషన్ ఫెయిర్ పోటీలను మిల్లెట్ ఫుడ్ ఉపయోగాలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించడం, తదితర పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్లు రాధ, నర్మద, లలిత, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మామిడి రైతులను ఆదుకోవాలి

వనపర్తి : రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అకాల వర్షాలు, ఈదురు గాలులకు మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.మామిడి రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. మామిడి పూత, కాయలు పట్టే దశలోనే వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఎన్ని మందులు స్ప్రే చేసినా పూత నిలవక చెట్లు తక్కువకాపు కాసి నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ఈదురు గాలులతో కాయలు రాలి పోయాయి. దీంతో తోటలకు అధిక పెట్టుబడులు పెట్టి నష్టాల బారిన పడాల్సి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మామిడి తోటల కౌలు రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం డిమాండ్ చేసింది.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



వనపర్తి : ఏఈ, టీపీబీఓ, వెటర్నరీ అసిస్టెంట్, గ్రూప్-1, ఏఆర్ఈ, డీఏఓ, ఎం వీ ఐ పేపర్ల లీకేజీ అంశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన టీఎస్ పీఎస్సీ బోర్డు చైర్మన్, కమిషన్, కార్యదర్శి , ఇతర బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రశ్నాపత్రాల లీకేజీలో టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌక్ లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సీపీఎం పట్టణ కార్యదర్శి డీ.కురుమయ్యలు మాట్లాడుతూ అసిస్టెంట్ ఇంజినీర్‌ఏఈ, ఇతర ప్రశ్నాపత్రాల లీకేజీలో టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. రాష్ట్రంలో లక్షలా దిమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆశతో ఎదురుచూ స్తున్నారన్నారు. విచారణ కోసం ఏర్పాటు చేయబడ్డ సిట్, 8 మంది నింది తులను రిమాండ్‌కు తరలించ డంతోనే సరిపెట్టుకోకుండా టీఎస్‌పీఎస్సీ చైర్మన్, కమిషన్, కార్యదర్శి మొత్తం సభ్యుల పాత్ర పై సమగ్ర విచారణ జరిపి నింది తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లీకేజీ అయినా పరీక్షలను రద్దుచేసి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. డిపార్ట్మెంట్ వ్యవహారాలు, పరీక్ష పేపర్లు, కీలకమైన పాస్వర్డ్ కమిషన్ లేదా చైర్మన్ సెక్రటరీలకు మాత్రమే తెలుస్తాయన్నారు. సెక్షన్ ఆఫీసర్ ఇంత కీలకమైన పేపర్లను ఫోటో తీసుకున్నాడంటే అక్కడ వాటికి భద్రత కల్పించడంలో బాధ్యులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో ఇట్టే అర్థమవుతుందన్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వనపర్తి పట్టణ కమిటీ సభ్యులు పరమేశ్వర చారి, రమేష్ పట్టణ నాయకులు నందిమల్ల రాములు, మద్దిలేటి, ఎం .మన్యం, జీ కురుమయ్య జీ. గట్టయ్య, డీ. బాలరాజు, జీ. బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి

కొత్తకోట : నేటినుంచి ప్రారంభమయ్యే రంజాన్ మాస ఉపవాస దీక్షల సందర్భంగా స్థానిక మున్సిపాలిటీలోని వివిధ మసీదుల వద్ద పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సి పల్ చైర్‌పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఇందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించి మున్సిపాలిటి కేంద్రంలో అన్ని మసీదుల వద్ద ఉపవాసాలు విరమించే సమయంలో ఆటోలను ఏర్పాటు చేసి..ప్రతినిత్యం తెల్లవారుజామున మసీదుల వద్ద పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలని కమిషనర్‌కు, మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, తహేసీన్ వహీద్ అలీతో పాటు 15వ వార్డు యూత్ అధ్యక్షులు ఎండీ సాధిక్ లు పాల్గొన్నారు.

దళితులకు వరం 'దళితబంధు'

వనపర్తిరూరల్ : తెలంగాణలో దళితుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ చేపట్టిన అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా దళితబంధుతో దళితుల జీవితాల్లో వెలుగు నింపుతుందని వనపర్తి మార్కెట్ కమిటీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడలో ద్యారపోగు శ్రీనుకు దళిత బంధు పథకం ద్వారా సిమెంట్ ఇటుకల తయారీ యూనిట్ మంజూరు చేసి పథకాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దళితులు సామాజికంగా ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగడానికి ఎంతగానో సహాయపడుతుందన్నారు. ఈ పథకం కింద వారి ఖాతాలో రూ.10 లక్షలు జమ చేసి ఆర్థికంగా ఎదగడానికి ప్రోత్స హిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ గంధం సత్యమ్మ , శరవంద, భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, డీ తిరుపతయ్య గంధం విజయ్ కుమార్, రఘునాయుడు పాల్గొన్నారు.

వలలో చిక్కుకొని మత్స్య కార్మికుడు మృతి

పాన్‌గల్ : చేపల వలలో చిక్కుకొని మత్స్య కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని కేతేపల్లి గ్రామంలో గురు వా రం చోటు చేసు కు ంది.బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన స్వామి(57) గ్రామ సమీపంలోని గుండ్ల చెరువులో బుధవారం సాయంత్రం చేపల పట్టేందుకు వెళ్లాడు. చెరువులో వేసిన వల తీసే క్రమంలో వలలో చిక్కుకొని మృతి చెందాడు. ఈ ఘటనపై స్వామి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగన్న తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని మత్స్య కార్మికుల సంఘం గ్రామాధ్యక్షుడు వెంకటయ్య కోరారు.

వృద్ధురాలి బలవన్మరణం

వీపనగండ్ల : ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ రామన్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..వీపనగండ్ల గ్రామానికి చెందిన కొండ సరోజమ్మ(80) ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని మృతి చెందినట్లు తెలిపారు.భర్త గతంలోని చనిపోయాడని, ఆమె మృతికి గల కార ణాలు తెలియాల్సిఉందన్నారు.కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

స్వైపింగ్ మిషన్‌కు మంటలు

వనపర్తిరూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో వృథాగా ఉన్న స్వైపింగ్ మిషన్‌కు మంటలు అంటుకున్న ఘటన గురువారం సాయ ంత్రం ఐదుగంటల ప్రాంతంలో చోటుచే సుకుంది. మంటలు అంటుకో వడంతో మునిసిపల్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు నీళ్లను చల్లారు. కొద్దిసేపటికి ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. మున్సిపల్ కమిషనర్ విక్రమ్ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ ఘటన ఏ విధంగా జరిగిందనే విషయం తెలియాల్సి ఉంది.

తీవ్ర నష్టం..

వనపర్తి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో స్వైపింగ్ మిషన్‌ను వాహనాన్ని వృథాగా మూలకు ఉంచడంతో కాలిపోయి తీవ్రనష్టం వాటిల్లిందని ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. ఈ విషయంపై పోరాటం చేశామని, దాని వెనక్కి పంపకుండా అలాగే పెట్టి ఇప్పుడు దాన్ని అంటి పెట్టారా లేదా షార్ట్ సర్క్యూట్ అయిందా అని ప్రశ్నించారు. విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అదనపు మీటర్లు తొలగించండి : నాగేంద్ర కుమార్

కొత్తకోట : దళితుల ఇండ్లకు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కొత్త మిటర్లకు వచ్చిన కరెంట్ బిల్లులు చెల్లించి వాటిని తొలగించుకొని పాత మీటర్ల ద్వారానే విద్యుత్ పొందాలని ఎలక్ట్రికల్ ఎస్ఈ నాగేంద్రకుమార్ పేర్కొన్నారు.గురువారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో విద్యుత్ అధికారులతో కలిసి ఎస్సీ కాలనీలో ఇండ్లను పరిశీలించారు. ఇప్పుడు మళ్లీ మీరు కొత్త మీటర్లకు బిల్లు వచ్చింది దానిని కట్టుకొని పాత మిటర్ ద్వారా విద్యుత్ సౌకర్యం పొందుకోవాలని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని విద్యుత్ అధికారులను కాలనీ వాసులు ప్రశ్నించారు. తమ గ్రామం ముంపునకు గురైందని.. విద్యుత్ బిల్లులు చెల్లించండి అంటూ బయపెట్టడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఎస్ఈ మాట్లాడుతూ ప్రభుత్వం మీకు సబ్సిడీ విద్యుత్ ఇస్తున్నమాట వాస్తవమే కానీ ఎంత మంది వినియోగిం చుకుంటున్నారన్నది తెలియడం లేదని చెప్పారు. కుటుంబానికి ఒక్కటి మాత్రమే విద్యుత్ మీటర్లు ఉండాలి అదనంగా ఉన్న మీటర్ల బిల్లులు చెల్లించి వాటిని తొలగించుకోవాలని అందుకు వారం రోజులు టైం ఇస్తున్నామని కాలనీ వాసులకు హెచ్చరికలు జారీ చేశారు. కొత్త మీటరు కావాలనుకున్నవారు కులం సర్టిఫికెట్ తో పాటు 12వందలు చెల్లించి కొత్త మీటరు తీసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ విస్సార్, లైన్ మెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తుపై మేధావులంతా మేల్కోవాలి

- ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్
- జనచైతన్య యాత్రతో జాగృతమవ్వాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్
- జన చైతన్య యాత్రపై గెట్ టు గెదర్ సమావేశం

నవతెలంగాణ - వనపర్తి

బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశవశతుపై ముంచుకొస్తున్న ముప్పును ఎదిరించేందుకు మేధావులంతా మేలుకోవాలని ప్రజా వైద్యశాల ప్రముఖ వైద్యులు డాక్టర్ మురళీధర్ పిలుపునిచ్చారు. బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టనున్న జనచైతన్య యాత్ర కు ముందస్తు సన్నద్ధతకు నిర్వహించిన గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ప్రముఖ న్యాయవాది వనగంటి నాగేశ్వర్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సీపీఎం ఆధ్వర్యంలో మూడు ప్రాంతాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న జన చైతన్య యాత్రలో భాగంగా ఈ నెల 24న నిజామాబాద్ లో ప్రారంభమై 28న వనపర్తి జిల్లాకు చేరుకోనున్న జనచైతన్య యాత్ర, బహిరంగ సభ విజయవంతం కోసం ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి పలువురు విద్యావంతులు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి రెండో సారి వచ్చాక దేశంలో రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్నాయని చెప్పారు.

అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ దేశంలో సరళీకరణ ఆర్థిక విధానాల అనంతరం మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేటీకరణ, మత ఉన్మాద చర్యలు వేగంగా విస్తరిస్తున్నాయని, మతోన్మాదం పేరిట మీ చిన్నకర శక్తులను బీజేపీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ ప్రోత్సహిస్తున్నాయన్నారు. సరళీకరణ ఆర్థిక విధానాలను ఉపయోగించుకొని మన ధర్మ శాస్త్రాన్ని అశాస్త్రీయంగా అమలుపరుస్తుందని దీనికి వ్యతిరేకంగా దేశ ప్రజానీకాన్ని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని సీపీఎం కేంద్ర కమిటీ పిలుపుని చ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల ప్రజలను చైతన్యం చేసేందుకు సీపీఎం ఆధ్వర్యంలో మూడు బస్సుయాత్రలు ప్రారంభించిందన్నారు. ఈ యాత్రలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సారథ్యం వహిస్తూ అన్ని జిల్లాలను కలుపుతూ 29వ తేదీన హైదరాబాద్ కు చేరుకొని యాత్ర ముగుస్తుందని చెప్పారు. అందులో భాగంగానే 28న వనపర్తికి యాత్ర చేరుకుంటుందని, ఈ యాత్ర బహిరంగ సభకు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులతోపాటు రైతు పోరాట సంఘం నాయకుడు విజ్జు కృష్ణన్ పాల్గొంటారని తెలిపారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రలను విజయవంతం చేయాలని యాత్ర యొక్క ఉద్దేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మేధావులను విద్యావంతులను అభ్యర్థించారు. ప్రతి ఒక్కరూ సీపీఎం జనచైతన్య యాత్రకు సంఘీభావం తెలిపి విజయవంతం చేయాలని కోరారు. ప్రముఖ న్యాయవాది మోహన్ కుమార్, డాక్టర్ భగవంతు, ప్రజాకవి జనజ్వాల, వేణుగోపాల్, నారాయణ వెంకటేశ్వర్లు, డాక్టర్ షఫీ ఓంకార్ నాగరాజు మాట్లాడారు. ఇకపై వామపక్షాలు అన్ని ఒక్కతాటిపైకి చేరి సమాజాన్ని మేల్కొల్పాడంలో ఒకటే ఏజెండాగా పనిచేయాలని సూచించారు. మేధావి వర్గం విద్యావంతులు మేల్కోనక పోవడం వల్లనే నేడు బీజేపీ ఆటలు ఆడుతోందని చెప్పారు. దేశ ప్రజలను చైతన్య పరిచేందుకు కంకణం కట్టుకున్న సీపీఎం కు అండగా నిలవడంతో పాటు జనాన్ని జాగృతం చేయాల్సిన తరణం ఆసన్నమైందన్నారు. మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టి జన చైతన్య యాత్రను తామంతా కలిసికట్టుగా కృషి చేస్తా మని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మునీర్, వెంకట్ రెడ్డి, జితేందర్,భీమయ్య సాయిలీల, మహేష్, రాజశేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.



నిత్య చైతన్య గీతిక 'భగత్‌సింగ్'

- భగత్‌సింగ్ వర్ధంతి సభలో పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ - వనపర్తి

ప్రజలను చైతన్యం చేయడంలో నిత్య చైతన్య గీతిక భగత్‌సింగ్ అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనే యులు అన్నారు. గురువారం (మార్చి 23న) భగత్ సింగ్ 92 వ వర్ధంతి సభను సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యాలయంలో గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. భగత్ సింగ్,రాజగురు సుఖదేవ్ చిత్రపటాలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి, సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా పుట్టాంజనేయులు మాట్లాడుతూ 1907 అక్టోబరు 7న బంగా గ్రామం, లయల్ పూర్ జిల్లా, పంజాబ్ రాష్ట్రంలో విద్యావతి సర్దార్ కిషన్ సింగ్ దంపతులకు జన్మించిన భగత్ సింగ్ 12 ఏళ్ల వయసు నుంచి మరణించేదాకా జాతీయ ఉద్యమంలో విరోచతమైన పాత్ర పోషించారన్నారు. సోషలిజం ఈ దేశానికి అవసరమని భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ,చంద్రశేఖర్ అజాద్ ఆయన అనుచ రులంతా విప్లవ వీరులంతా ఒక నిర్ణయానికి వచ్చి 1928 లో కీర్తి కిసాన్ పార్టీ ఏర్పాటు చేశారన్నారు. హిందూస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ గా మొదటి పేరు పెట్టుకున్న వారు సిద్ధాంతాలపై అవగాహన వచ్చాక హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ ఆర్మీగా పేరు మార్చుకున్నారన్నారు. నవజీవన్ భారత్ సభ 1926 లో స్థాపించి సభలు సమావేశాలు జరిపి ప్రజలను చైతన్యం చేశారన్నారు. భగత్ సింగ్ నాస్తికుడిగా ఎందుకు మారాల్సి వచ్చిందో ఒక పుస్తకం రాశారన్నారు. త్యాగం, బలిదానం రెండు విధాలు గుండు దెబ్బతిని ఉరికంభం ఎక్కి చనిపోవడం ఒకటి, జీవితమంతా భవనం బరువు మోస్తూ ఉండటం త్యాగాలు చేస్తూ సమాజ మార్పు కోసం కృషి చేయడం రెండు రకాలుగా ఈ త్యాగాలు ఉంటా యని అన్నారు. భగత్ సింగ్ కలం ,గళం రెండు ప్రచారానికి సాధనాలు మంచి రచయిత ,మంచి వక్త ,హిందీ, ఉర్దూ, పంజాబీ, ఇంగ్లీషులో మంచి ప్రావీణ్యం కలిగిన నాయకుడని అన్నారు. 19 29లో జైల్లో భగత్ సింగ్ నిరాహార దీక్ష చేసి ఏడు డిమాండ్ల సాధన కోసం 63 రోజులు నిరాహార దీక్ష చేశారు. 1931 మార్చి 23న భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసిందని తెలిపారు. ఆరోజు మిస్టర్ మేజిస్ట్రేట్ మీరు చాలా అదృష్టవంతులు భారత విప్లవకారులు గొప్ప లక్ష్యాల కోసం కృషి చేస్తున్న విప్లవ వీరులు నవ్వుతూ ఎలా ప్రణాళిపిస్తారో చూసే అవకాశం నీకు దొరికింది అని అన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. విప్లవం వర్ధిల్లాలి. తెల్లదొరతనం పో వాలి.. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ 23 ఏళ్ల చిన్నత నంలో దేశం కోసం ప్రాణాలర్పించారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడమే భగత్ సింగ్ ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డీ.కురుమయ్య, నందిమల్ల రాములు, జీ బాలస్వామి, డీ. గట్టయ్య, రత్నయ్య, శేషన్న, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, కేవీపీఎస్ జిల్లా నాయకులు గంధం గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం భగత్‌సింగ్ : ఏఐఎస్ఎఫ్

దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల త్యాగం నేటి యువతరానికి ఆదర్శం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జే. నరేష్, డివిజన్ కార్యదర్శి గోకం వంశీ అన్నారు. వనపర్తి సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి పూలమా లవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జే రమేష్, ఏఐ ఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి విజయ్ నాయ కులు భానుప్రకాష్ మహేష్ భాను సాగర్ వెంకటేష్ పాల్గొన్నారు.


వీపనగండ్లలో..

మహనీయుడు భగత్‌సింగ్

కొత్తకోట: దేశంకోసం ప్రాణాలర్పించిన మహనీయుడు భగత్ సింగ్ అని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 1907లో అక్టోబర్ 7న బంగ గ్రామం లయల్ పూర్ జిల్లా పంజాబ్ రాష్ట్రంలో విద్యావతి సర్దార్ కిషన్ సింగ్ దంపతులకు జన్మించాడని అన్నారు. 1929లో జైల్లో భగత్‌సింగ్ నిరాహారదీక్షలు చేసి ఏడు డిమాండ్ల సాధ న కోసం 63 రోజులు పోరాటం చేస్తూ జైలు జీవితం గడిపా రని అన్నారు. భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులను బ్రిటిష్ ప్రభుత్వం 1931 మార్చి 23న ఉరి తీసిందని పేర్కొ న్నారు. 23 ఏళ్ల చిన్నతనంలో దేశం కోసం ప్రాణాల ర్పించా రని మతం వ్యక్తిగతం మత ఉన్మాదానికి వ్యతిరేకంగా ఆ యన అనేక విశ్లేషణలు చేశారని చెప్పారు. ఈ కార్యక్ర మంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కే వెంకటయ్య, సిఐటియు మండల నాయకులు పి విజయ్, శివ, జె.రాజు, మద్దిలేటి, పి శ్యాంసుందర్, జె శ్రీను, ఎర్ర రాజు పాల్గొన్నారు.

ఘన నివాళి..

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి సంగినేనిపల్లి బొల్లారం తదితర గ్రామాలలో భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. సంగినేనిపల్లిలో భగత్ సింగ్ చిత్రపటానికి ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ , సర్పంచ్ ఆర్ మౌలాలీలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయ సాధనకు యువత ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామచంద్రయ్య గౌడ్ , ముత్యాలు ,మీసాల మోహన్, రాము డు , మహబూబ్ పాషా, ఖాజా హుస్సేన్ ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు : కాంగ్రెస్

కొత్తకోట : అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులను స్థానిక పోలీసులు అరెస్టు చేసిస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నా రు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని తలపించే విధంగా రాష్ట్ర ంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంద న్నారు. అరెస్ట్ అయిన వారిలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్ల బాబు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు ఎన్.జే.బోయేజ్, పి.కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్, మేస్త్రి శ్రీనివాస్, కౌన్సిలర్ బీ్ల్ల నాగన్న , మండల ప్రచార కార్యదర్శి పి.మోహన్ రెడ్డి,బీసీ సెల్ నాయకుడు రాములు యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభాన్ శ్యాంలు ఉన్నారు.



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణం, మండలంలోని కాంగ్రెస్ నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి , సిట్ విచారణ ఉన్న నేపథ్యంలో హైదరాబాద్ వెళ్తారని ఆత్మకూరు పట్టణానికి చెందిన పోలీసులు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు, నియోజకవర్గ యువజన సంఘం నాయకులు తులసిరాజు, నాయకులు రహమతుల్లా ,వెంకటన్న మహిమూద్ తదితరులు ఉన్నారు.

పెబ్బేరు : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ వ్యవహారంలో విచారణకు హాజరవుతున్న నేపథ్యంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేపర్ లీక్ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా 30లక్షల నిరుద్యోగుల జీవితాలకు సంబంధించిన విషయం అన్నారు. సర్కార్ దోషులను పట్టుకోవడం మరిచి, కాంగ్రెస్ పార్టీ నేతలను విచారణలు, అరెస్టులు చేయడమేమిటని ప్రశ్నించారు. అరెస్ట్ అయిన వారిలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కిరెడ్డి, మండల అధ్యక్షుడు, యూత్ నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ సత్యనారాయణ, పట్టణ ఉపాధ్యక్షుడు గంధం సునీల్, రజక నరసింహ, మాజీ డైరెక్టర్ రా ములు, మండల యూత్ నాయకులు సాయి గౌడ్, గంధం అంజి, హేమంత్ రెడ్డి, అనిల్ తదితరులు ఉన్నారు.

బస్తీ దవఖానను .. పరిశీలించిన డీఎంహెచ్ఓ

ఆత్మకూరు : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని బస్తీ దవఖానను శుక్ర వారం సాయంత్రం జిల్లా వైద్యాధికారి రవిశంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేస్తున్న బస్తీ దవఖానాలో ఏర్పాట్లు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బస్తీ దవఖానలోని ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఆరోగ్యసూపర్‌వైజర్ నరేందర్‌గౌడ్,సిబ్బందిగోపాల్, రాజు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోండి

పానగల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి సూచించారు. గురువారం మండలం తెల్లరాళ్లపల్లి తండాలోని కంటివెలుగు, నర్సరీ, అంగన్వాడీ సెంటర్‌ను ఎంపీడీవో పరిశీలించారు. కంటి వెలుగు, అంగన్వాడీ కేంద్రంలో రిజిస్టర్‌లను, నర్సరీ పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్మద, డాక్టర్లమమత,అంగన్వాడీ, ఆశా తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి పది పరీక్షల హాల్ టికెట్లు

వనపర్తి రూరల్ : 2022బి 23 విద్యా సంవత్సరానికి ఏప్రిల్ 3 నుంచి జరుగనున్న పది పరీక్షల హాల్ టికెట్లు శుక్రవారం నుంచి డౌన్లోడ్ చేసుకునే అవకాశం ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మీ పాఠశాలలో చదువుతున్న అభ్యర్థుల హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకుని, హాల్ టికెట్లను అభ్యర్థులకు అందజేయాలని సూచించారు. డౌన్లోడ్ కోసం.. www.bsc.telangana.gov.in వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్లు పొందాలని పేర్కొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

ఆత్మకూరు : నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి శనివారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆత్మకూరుకు విచ్చేయుచున్నట్లు భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్ వద్ద ఉదయం 10 గంటలకు ఆత్మీయ సమ్మేళనం ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం 2:30 గంటలకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, చైర్మన్లు, సర్పంచులు వివిధ సంఘాల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు అవార్డుల ప్రదానం

కొత్తకోట : నేషనల్ పంచాయతీ అవార్డ్స్ లో భాగంగా వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండల పరిషత్ కార్యాలయం జయశంకర్ సమావేశ మందిరం దగ్గర శుక్రవారం 24 మధ్యాహ్నం 2 గంటలకు నేషనల్ పంచాయతీ అవార్డ్స్ ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ ,ఎంపీడీవో శ్రీపాద, గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో అవార్డు ఎంపికైన గ్రామపంచాయతీలు, రాయినిపేట, నాటవెళ్లి, పామాపురం, ఆమడబాకుల, ఉల్లెం కొండ,మీరాశి పల్లి, నాచారం పేట, భూత్పూర్ , కానాయపల్లి, పాలెం ,కనిమెట్ట, గ్రామ పంచాయతీలకు అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేతులమీదుగా సర్పం చులు, పంచాయతీ కార్యద ర్శులకు అవార్డుల ప్రదానంతో పాటు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, చైర్మన్లు , అధి కారులు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పానగల్ :గ్రామపంచాయతీలకు అవార్డుల ప్రదానం ఉంటుందని మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీల సర్పం చులు, గ్రామ కార్యదర్శులకు సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మాన్ని ఉదయం 10 గంటలకు జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతి నిధులు, ఎంపీటీసీలు, అధికారులు హాజరుకావాలని కోరారు.

సమయపాలన పాటించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ

ఆత్మకూరు : పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశా లలు ప్రభుత్వం నిర్ణయించిన సమయాన్ని పాటించడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే.రాఘవ పేర్కొన్నారు.శుక్రవారం విలేక రులతో ఆయన మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహిస్తుండగా పట్టణ ంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు ప్రత్యేక తరగతుల పేరిట మధ్యాహ్నం 3గంటల వరకు పాఠశాలలను నిర్వహిస్తున్నాయన్నారు. ప్రభుత్వం నిర్ణయి ంచిన సమయానికి విరుద్ధంగా పాఠశాలలు కొనసాగించొద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

హీల్ మిషన్ చికిత్సతో రోగాలు దూరం

కొత్తకోట : జర్మనీ టెక్నాలజీతో.. శాస్త్రవేత్త "మార్కై షమిక్కి" కనుగొన్న హీల్ మిషన్‌తో 229 రోగాలకు డాక్టర్ లేకుండా..మందులు వాడకుండా..ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా సర్వ రోగాలను నివారిం చవచ్చని హీల్ డాక్టర్ చెరుకు రమేష్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని సామాజిక కార్యకర్త, దళిత పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎస్.ఆర్ ప్రేమయ్య నివాసంలో వివిధ వ్యాధులతో ఉన్న 32 మందికి హీల్ మిషన్‌తో చికిత్స ప్రారంభించి మాట్లాడారు. బీపీ, షుగర్, థైరాయిడ్, గ్యాస్ ట్రబుల్, మైగ్రేన్ తలనొప్పి, మోకాళ్లనొప్పి, నిద్రలేమి, మెంటల్ టెన్షన్స్, కీళ్ల నొప్పి, నడుంనొప్పికి హీల్ మిషన్‌తో చికిత్స చేసి రోగాలకు కొంత రిలీఫ్ కల్పించినట్లు బాధితులు ఆనందం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.మహబూబ్నగర్ జిల్లా ఈదుగానిపల్లి గ్రామానికి చెందిన విటల్ రెడ్డి పక్షవాతంతో బాధపడుతుండగా అతనికి హీల్ మిషన్ ద్వారా చికిత్స అందించి పక్షవాతాన్ని తగ్గించగా ప్రస్తుతం ఆయనపై అంతస్తుకు స్వయంగా వెళ్తున్నాడని తెలిపారు.సామాజిక కార్యకర్త, దళిత పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎస్ఆర్ ప్రేమయ్య నివాసంలో ప్రత్యేక సబ్ సెంటర్ ప్రారంభించి సామా న్యులు, మధ్యతరగతి కుటుం బాలకు తన వద్ద ఉన్న హీల్ మిషన్ తో చికిత్స నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్, సామాజిక కార్యకర్త ఎస్ఆర్ ప్రేమయ్య, ఉమ్మడి జిల్లాల బీఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, సుజాత , శ్రీను, మాదిగ జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు కిరణ్ మాదిగ, శ్యాం,సోషల్ మీడియా వారియర్ గాడిల నవీన్ తదిరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్ల వితరణ

ఆత్మకూరు : మండలంలోని ఖానాపురం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆత్మకూర్ వాసవీ క్లబ్, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో గురువారం పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వాసవీ క్లబ్ సభ్యులకు ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వా సవీ క్లబ్ రీజనల్ చైర్మన్ రాముని నీలేష్, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పులిమామిడి రమేష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కలవ రా జయ్య వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్. నవీన్ , సెక్రటరీ పవన్ ,ట్రెజరర్ వై రామ్మోహన్ , ఎస్. రమేష్, కే శ్రీధర్ ,కే శ్రీకాంత్ ,సుమశ్రీ అర్చన , పాఠశాల ఉపాధ్యాయులు దోమ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
శుక్రవారం 24 మార్చి 2023

నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం

నవ తెలంగాణ- కందనూలు

రంజాన్ పవిత్ర మాసం శనివారం నుంచి ప్రారంభం అవుతుంది. శుక్రవారం నెలవంక కనిపించడంతో పవిత్రమాసం ప్రారంభమైంది. ముస్లింలు నెలరోజులపాటు ఉపవాస దీక్షతోపాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఇందుకోసం మసీద్‌లను ముస్తాబు చేశారు. జిల్లా కేంద్రంలోని జామా మసీద్ తోపాటు అన్ని మసీద్‌లలో ఇషానమాజ్ అనంతరం రాత్రి 8:30 నుంచి ప్రత్యేక తరావి నమాజ్ ఉంటుంది. అన్ని మసీద్‌లలో ఖురాన్ కంఠ స్థం కలిగిన హఫీజ్‌లు ప్రతిరోజూ పవిత్ర ఖురాన్‌ను వినిపిస్తారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని మసీద్ ఏ ఖమర్ ఉనీసా, మసీద్ మూసా, ఏ సయ్యదా అమీనా మస్జిద్‌లో తారావి ప్రత్యేక నమాజ్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు.

అమ్మపాద పూజను విజయవంతం చేద్దాం..

• ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్..



వెల్దండ: ఈ నెల 26 ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగే అమ్మ పాద పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ అన్నారు. మండల పరిధిలోని రాచూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో గురువారం అమ్మ పాద పూజా కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మూడు వేల మంది తల్లులతో అమ్మపాద పూజ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తమ తల్లిదండ్రులను తీసుకొని రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకట్‌రెడ్డి, నాయకులు చిత్తరంజన్ దాస్, పూరి రమేష్, రాఘవేందర్ పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన కల్పించాలి



నవతెలంగాణ -కందనూలు

క్షయ వ్యాధిపై అపోహలు పెట్టుకోకుండా సరైన వైద్యసహాయం పొంది నివారిం చుకోవచ్చని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. ఈ నెల 24న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లో క్షయవ్యాధి నివారణకు అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీబీ పేషంట్‌లు ప్రతినెల పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఈ వ్యాధిపై అపోహలు పెట్టుకోవద్దని సరైన వైద్య సహాయం తీసుకుని నివారణ చేయించుకోవచ్చని తెలిపారు. ప్రజలలో క్షయవ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. రెండు వారాలు దగ్గు, జ్వరం, బరువు తగ్గడం లక్షణాలు ఉంటే టీబీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమాజంలో టీబి వ్యాధి విస్తరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మనుచౌదరి, మోతిలాల్, డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి రవినాయక్, డీపీవో కృష్ణ, టీబీ ప్రత్యేక అధికారి డాక్టర్ రాజశేఖర్, డీపీవో రేణయ్య, ఆర్డీవోలు, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలపై పోరాడుదాం

• సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్



నవతెలంగాణ -కందనూలు

బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సుయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్ పిలుపునిచ్చారు. ఈ నెల 17 నుంచి 29వరకు జరిగే జన చైతన్య బస్సుయాత్రల గోడపత్రికలను దేశిటిక్యాలలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 28న నిర్వహించే బహిరంగకు కేంద్రకమిటీ సభ్యుల విజ్జు కృష్ణన్ హాజరవుతున్నారని తెలిపారు. మోదీ, అమిత్ షాల నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడితే ప్రజలపై భారాలను మోపు తూ 23 కోట్ల మందిని పేదలుగా దేశంలో చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే భాష పేరుతో హిందీ సంస్కృతాన్ని రుద్దుతున్నారని, విద్యలో జ్యోతిష్యశాస్త్రాన్ని, సంస్కృతాన్ని పాఠ్యాంశాలుగా మార్చారని దేశంలో ఒకే మతం ఉండాలంటూ హిందూ ఇతరులపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ మానవాభివృద్ధి ఆకలి సూచికలో మన దేశం 141వ స్థానాన్ని దిగజారిందని విద్యలో 30వ స్థానాన్ని సంపాదించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్లను నేరుగారిచేందుకు కేంద్రం పూనుకున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తన మతోన్మాద విభజన రాజకీయాలతో అధికా రంలోకి రావాలని ప్రయత్నిస్తున్నదని, ఆ విధానాలను అడ్డుకుంటామన్నారు. ఈ నెల 28న జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి రాము, నాయకులు భూషయ్య, శ్రీను, రాజు, రాము, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రాగి బిందెల పంపిణీ



అచ్చంపేట: ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్ పుట్టినరోజూ సందర్భంగా గురువారం ఉగాది పండుగ పురస్కరించుకొని లక్ష రూపాయలు ఖర్చు చేస్తూ.. వంద మంది ఆలయ సిబ్బందికి రాగి బిందెలు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది తన పుట్టినరోజు సందర్భంగా ఏదైనా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నవతెలంగాణతో చైర్మన్ సుధాకర్ తెలిపారు. భవిష్యత్ కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ప్రజల జీవితాలను ప్రతిబింబిస్తున్న కవిత్వం

కందనూలు: తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఈనాటి వరకు ప్రజల జీవితాలను తమ కవితల ద్వారా కవిత్వాన్ని రాస్తూ చైతన్యం చేస్తున్నారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కొనియాడారు. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం భాషాసాంస్కృతిక ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరిశంకర అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కవిసమ్మేళనంలో పాల్గొన్న నాగర్‌కర్నూల్‌కు చెందిన కవి వనపట్ల సుబ్బయ్యను ఇతర కవులను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కవులు గాయకుల రచయితల పాత్ర గణ నీయమైందని, అదే తోవలో ఇప్పుడున్న దేశ పరిస్థితులపై మతం పేరుతో జరుగుతున్న పరిణామాలపై మతసామరస్యత సామాజిక విలువలకోసం ప్రజలను చైతన్యులను చేస్తూ తమ కవిత్వాన్ని రాయాలని పిలుపునిచ్చారు. శాసనమండలి సభ్యులు ప్రజాకవి గోరటివెంకన్న, భాషా, సాం స్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, అమ్మంగి వేణుగోపాల్, కందికొండ మోహన్, వహీద్‌ఖాన్, ముచ్చర్ల దినకర్, కల్వకోల్ మద్దిలేటి, కాశన్న పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ్ పక్వాడా'



నవతెలంగాణ- మిడ్జిల్

గర్భిణులు బాలింతలు, చిన్నారుల్లో పౌష్టికాహారలోపం అధిగమించి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా (పోషణపక్షం) నిర్వహిస్తున్నారు. గురు వారం మండలంలోని గ్రామపంచాయతీ మంగలిగడ్డ, లాక్యతాండ అంగన్‌వాడీలో బాలికలు, బాలింతలు, మహిళలకు, తల్లులకు పోషణ విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లిపాల ఆవశ్యకత, తోటలు, అనుబంధ పౌష్టికాహారంపై అంగన్‌వాడీ టీచర్ రంగమ్మ అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వార్డుమెంబర్ బుజ్జి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి

• కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు



రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, 4 మున్సిపాలి టీల్లో నీటిఎద్దడి రాకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికతో నీటి సరఫరాను అందిం చేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశపు మందిరంలో ఎండతీవ్రతతో ప్రజల ఆరోగ్య సమస్యలు, వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలపై ఆర్ డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ అధికారులు, ఇంజనీర్‌లు, డీపీవో, ఉద్యాన, వ్యవసా య, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు మున్సిపల్ పట్టణ ప్రాంతం వార్డులు 710, గ్రా మాల నివాస ప్రాంతాలలోని జనాభాకు సరిపోయేంత నీరు లభ్యంగా ఉందా లేదా వంటి వివరాలపై పంచాయతీలు మున్సిపాలిటీల వారీగా కలెక్టర్ సమీ క్షించారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో 811.80 ఫీట్లకుగాను ప్రస్తుతం 35.370 టీఎంసీల నీటిలభ్యత ఉందని, శ్రీశైలం జలాశయంలో 25టీఎంసీల వరకు వస్తే జలాశయం నుంచి లిఫ్ట్‌చేయడం ఇబ్బందిగా అవుతుందని, సాగర్‌జలాల నుంచి రివర్స్ పంపిన ద్వారా శ్రీశైలం జలాశాయానికి తరలించి తాగునీటికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని, ప్రతిరోజూ తాగునీటికోసం 0.6 టీఎంసీలు, ప్రతి మాసానికి 2.4 టీఎంసీలు తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రణాళి కాబద్ధంగా చేస్తున్నామని ఈఈ ఆర్డబ్ల్యూఎస్ సుధాకర్‌సింగ్ కలెక్టర్‌కు వివరించారు. వేసవికాలంలో 710 గ్రామాల్లో ప్రతిరోజూ 79లక్షల లీటర్ల తాగునీటికి కొరత లేకుండా మిషన్ భగీరథ ద్వారా అందించాలని అధికారులను ఆదేశించారు. ఇప్ప టి నుంచే పటిష్ఠ ప్రణాళిక రూపొందించుకొని పగడ్బందీ చర్యలు తీసుకో వాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని 88 చెంచు పెంటలకు తాగునీరు అందిం చేందుకు ఎంత డబ్బైనా ఖర్చు చేస్తామని, తాగునీటి సమస్య తలెత్తకూడదని అధికారులను ఆదేశించారు. చెంచుపెంటల్లో నీటి సరఫరాకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంప్‌హౌస్‌లోకి కావాల్సిన నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖను ఆదేశిస్తామన్నారు. ఎక్కడ కూడా లీకేజీ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తనిఖీలు నిర్వహించి తాగు నీటి సమస్య తలెత్తే ప్రాంతాలు, ఏఏ మరమ్మతులు చేపట్టాలి, తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తదితర వాటిపై నివేదికలు అందజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సంవత్సరం తీవ్రమైన ఎండలో ఉన్నందున ప్రజల ఎవరికి ఆరోగ్య సమస్యలు తలెత్తకుం డా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పీహెచ్సీలో రెండు బెడ్లను ప్రతి పీహెచ్‌సీలో పది బెడ్లను కేవలం ఎండతీవ్రతతో ఆరోగ్య సమస్యలు తరితే వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని సుధాకర్‌లాల్ తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ నుంచి అప్రమత్తంగా ఉన్నామని కలెక్టర్‌కు వివరించారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో గ్రీన్ మ్యాట్‌తో నీడనిచ్చేలా ఏర్పాటు చేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తప్పనిసరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాల న్నారు. అదేవి ధంగా హరితహారం ద్వారా నాటిన మొక్కల సంరక్షణకై ప్రతి వారంలో రెండు రోజులు నీటిని పట్టాలని ప్రతిమొక్క చుట్టూ నీటి ప్రమాణం పెంచేలా గుంతలు తీయాలన్నారు. ఆర్డీవోలు తమ ప్రాంతాల గ్రామాలు వార్డులను పర్యటించి ప్రజ లకు అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షాలతో ఆస్తిపంటనష్ట వివరాలను తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారులు, ఆర్డీవోలు, పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కాకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీల్లో ఉన్న నీటి సమస్యలపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు తెలియజేయాలని డీపీవోను ఆదేశించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు చెట్ల మధ్యలో జీనుగా మొక్కలను పెంచాలన్నారు. అదేవిధంగా మామిడి రైతులు మామిడికా యలను ఎండల వేడి నుంచి సంరక్షించేందుకు 13:0:45 పొటా షియం ఒక లీటర్లు నీటిని కలిపి పిచికారి చేయాలని వాటి వల్ల మామిడి కాయలకు నష్టం జరగదని జిల్లా ఉద్యాన శాఖ అధికారి వివరించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో 266హెక్టార్లలో పంటనష్టం జరిగిందని కలెక్టర్‌కు వివరించారు. అదనపు కలెక్టర్లు మనుచౌదరి, మోతిలాల్, డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, డీపీవో కృష్ణ, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈలు సుధాకర్‌సింగ్, శ్రీధర్, ఉద్యాన శాఖఅధికారి చంద్రశేఖరరావు, ఆర్డీవోలు నాగలక్ష్మి, పాండునాయక్, హనుమాన్‌నాయక్, మున్సిపల్ కమిషనర్లు ఆర్డబ్ల్యూఎస్ డీఈలు, ఏఈలు మున్సిపల్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలలో రాణించాలి: ఎస్సై

పెద్దకొత్తపల్లి: యువకులు క్రీడలపై ఆసక్తిని పెంచుకొని క్రీడలలో రాణిస్తే మంచి భవిష్యత్ ఉం టుందని ఎస్సై రాము యువతకు సూచించారు. ఉగాది సందర్భంగా మండల పరిధిలోని చిన్న కొత్తపల్లిలోని జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గతరెండు రోజులుగా జరిగిన కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం ఎస్సై రాము, హర్ష యువసేన తాలూకా నాయకుడు రవినాయక్, మేకల చంద్రయ్య యాదవులు బహుమతి ప్రధానం చేశారు. మొదటిబహుమతి నర్సింగరా వుప ల్లి గ్రామ జట్టుకు 10116 రూపాయలను, రెండువ బహుమతి నాగర్‌కర్నూల్ 5116 రూపాయలను, మూడవ బహుమతి లింగాల 311రూపాయలను అం దజేశారు. చంద్రబండతాండ సర్పంచ్ రామ్ లాల్ నాయక్, మరికల్ ఉపసర్పంచ్ జగన్, చిన్నకొత్తపల్లి టీఆర్ఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ యాదవ్, తిప్పరాజు లింగస్వామి, కాటేపాగా ఎలేందర్, ఎల్లస్వామి పాల్గొన్నారు.

నీటీ శుద్ధి యంత్రం ప్రారంభం

నవెల్దండ : ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వెల్దండ మండలంలోని మర్రిగుంత తండా పరిధిలో నెమలి గుండుతండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నీటిశుద్ధి యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. గతంలో తండాలో పర్యటించిన రాఘవేందర్ రెడ్డి తండావాసుల కోరిక మేరకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. హామీలో భాగంగా ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్‌ను తండావాసులతో కలిసి ప్రారం భించామన్నారు. అలాగే మండలంలోని చెదురుపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని బొల్లిగుట్ట తండా హనుమాన్ దేవాలయం సందర్శించారు. అనంతరం బైరాపూర్‌ని పెద్దమ్మ, ఇదమ్మ దేవాలయాలను, గనుగట్టుతండా పరిధిలోని ఒంటి గుడిసెతండా, బద్రిగాను తండా లలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయాలను సందర్శించారు. బొల్లిగుట్ట తండాహనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుజ్జి దేశ్యనాయక్, మాజీ జెడ్పీటీసీ వెంకట్‌నాయక్, లాలునాయక్, వాల్యానాయక్, పుల్సింగ్, నారాయణ పాల్గొన్నారు.



'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

నవ తెలంగాణ -కందనూలు



ఏప్రిల్ నెల 3 నుంచి ప్రారంభం కానున్న పదోతరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో ఏ చిన్న పొరపాటుకు ఆస్కారం కల్పించకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం హైదరాబాదు నుంచి ఎస్ఎస్సీ బోర్డు డైరెక్టర్ రమేష్‌తో కలిసి ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా మరియు మండల విద్యాశాఖ అధికారులు, డిపార్ట్మెంట్, చీఫ్ సూపరింటెండెంట్‌లతో పదో తరగతి పరీక్షల నిర్వహణపై డైరెక్టర్ దేవసేన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దేవసేన మాట్లాడుతూ.. పది పరీక్షలపై అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంటుందని ఆమె అన్నారు. ఏ చిన్న తప్పి దానికి ఆస్కారం కల్పించినా అది రాష్ట్ర వ్యాప్తంగా ఇబ్బందికర పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆమె అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నిబంధనలకు అనుగుణంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా సీఎస్‌లు, ఇన్విజిలేటర్లు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ హితవు పలికారు. ఎస్ఎస్సీ బోర్డు ద్వారా జారీ అయిన నియమ నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పరుచుకుని ఎలాంటి లోటుపాట్లకు తావివ్వ కుండా పక్కాగా పరీక్షలను నిర్వహించాలని సూచించారు. ఎలాంటి అనుమానాలు అపోహలకు తావులేకుండా ని బంధనలు తూ.చా తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. తప్పనిసరిగా సీసీ కెమెరా రికార్డింగ్ నడుమ క్వశ్చన్ పేపర్లు తెరిచేలా చర్యలు తీసుకోవాలని డీఈవోకు ఆమె సూచించారు. ఎక్కడైనా ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి సంఘటనలు జరిగితే చీఫ్ సూపరింటెండెంట్లను బాధ్యులుగా పరిగణిస్తామని ఆమె హెచ్చరించారు. పరీక్ష కేంద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్‌ఫోన్లు అనుమతిం చకూడదని ఆమె తెలిపారు. ఒకవేళ ఎవరైనా సెల్‌ఫోన్లు తీసుకువస్తే, గేట్ వద్దనే స్వాధీనపరుచుకుని వాటిని డిపాజిట్ చేసుకునేలా డీఈవో ఏర్పాట్లు చేయాలన్నారు. బయటి వ్యక్తులు ఎవరూలోనికి వెళ్లకుండా చూడాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎగ్జామ్ సెంటర్ నుండి ఎవరూ బయటకు రాకుండా నిఘా ఉంచాలని ఆదేశించారు. మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పరీక్షలను పకడ్బం దీగా నిర్వహించాలని సూచించారు. డీఈవో ఆకస్మిక తనిఖీల కోసం నిబద్ధత గల అధికారులను నియమించాలని, తనిఖీల్లో ఎక్కడైనా నిబంధనల అతిక్రమణ జరిగినట్టు కనిపిస్తే సిఎస్‌లు, ఇన్విజిలేటర్లపై వేటు తప్పదని ఆమె స్పష్టం చేశారు. పోలీసు బందోబస్తు మధ్య ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రతి కేంద్రంలో సరిపడా ఫర్నిచర్, తాగునీటి వసతి, ఇన్విజిలేటర్లు, ఓఎంఆర్ షీట్లు, ఆన్సర్ షీట్‌లు తదితర సదుపాయాలను చీఫ్ సూపరింటెండెంట్లు స్వయంగా పరిశీలించుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే డీఈవోల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో తప్పని సరిగా విద్యుత్ వసతి, సీలింగ్ ఫ్యాన్ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం 10:30 గంటల నుంచి పదోతరగతి విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని ఆమె తెలిపారు. హాల్‌టికెట్లు ఏమైనా పొరపాట్లు ఉంటే డీఈవో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 62 పరీక్షా కేంద్రాల ఏర్పాటు విద్యార్థుల వివరాలను డీఈవో గోవిందరాజులు వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమెకు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డీఈవో గోవిందరాజులు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వరశెట్టి, మండల విద్యాధికారులు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం: సీపీఐ(ఎం)

నవతెలంగాణ -కందనూలు

స్వాతంత్ర సమరయోధులు విప్లవ పోరాటలకు స్ఫూర్తి భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దామని సీపీఎం జిల్లా కా ర్యదర్శి పర్వతాలు అన్నారు. గురువారం సీపీఎం జిల్లా కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వా తంత్ర పోరాటంలో అతి చిన్న వయసులోనే బ్రిటిష్ ము ష్కరులకు ఎదురొడ్డి పోరాడిన మహోన్నతుడు భగత్‌సింగ్ అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని అన్నా రు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని సీపీఐ లక్ష్మణాచారి భవ న్‌లో గురువారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజ్ గురు, సుక్‌దేవ్ వర్ధంతి స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు పోరాడు దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్త రామ స్వామి, ఏఐ వైఎఫ్ జిల్లా టౌన్ గోపిచారి, ఏవైఎఫ్ ఖాజా, తిమ్మాజిపేట సుశీల, సురేష్, ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, మండల కార్యదర్శి అశోక్, నా యకులు నరసింహగౌడ్, రాజు, వెంకటేష్, రమేష్, సురేష్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్:
పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో గురువారం భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ఉపాధ్యాయుడు క్రాంతికుమార్ తెలిపారు. భారత స్వాతంత్ర సిద్ధికి పోరాడేలా భారతదేశ యువతను ప్రేరేపించిన మహా గొప్ప మనిషి భగత్ సింగ్ అని ఉపాధ్యాయుడు క్రాంతికుమార్ అన్నారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇందిరమ్మ, లావణ్య, స్వప్న, గౌసియా, ఉదయకుమారి పాల్గొన్నారు.





ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

• కలెక్టర్ పి ఉదయ్ కుమార్



నవతెలంగాణ- కందనూలు

జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన వివిధ పనుల్లో ఎప్పటి కప్పుడు పురోగతితోపాటు ఉపాధి కూలీల సంఖ్యను పెంచి ప్రతి జాబ్‌కా ర్డుకు వందరోజుల పని కల్పించాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఎంపీడీ వోలను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమా వేశ మందిరంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్, నర్సరీల నిర్వహణ హరి తహారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సబ్సిడీ రుణాలపై ఎంపీడీవోలు, ఎంపీవోలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. ఉపాధిహామీ పనుల్లో కూలీల హాజరుశాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని, తక్కువ పనితీరు కనబరుస్తున్న గ్రామాలు, మండలాలపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో 1,88,012 ఉపాధిహామీ జాబ్‌కార్డులు ఉన్నాయని, అందులో 83064 కుటుంబాలకు చెం దిన 1,83,077 మందికి ఉపాధి హామీ పనులు కల్పించవచ్చని,1,09,343 మంది ఉపాధిహామీ పనులకు వస్తున్నారని కలెక్టర్ వివరించారు. రానున్న మూడు నెలల్లో రోజువారీగా 20శాతం కూలీల సంఖ్యను పెంచుతూ ఉపాధిహామీ పనులను కల్పించాలని మండల అభివృద్ధి అధికారాలను ఆదేశించారు. ఉపాధిహామీ కూలీల వివరాలపై మండలాల వారీగా సమీక్షించారు. హరిత హారంలో భాగంగా ప్రతీ గ్రామ పంచాయతీలో నాటిన మొక్కలను వం దశాతం మొక్కలు బతికేలా చూడాలని, నర్సరీల్లో ఉన్న మొక్కలకు నీటి సదుపాయం కల్పించాలని, మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వేసవి దృష్ట్యా మొక్కలకు ప్రతిరోజూ నీరు అందించాలని, నర్సరీలలో, బృహత్ పల్లె ప్రకృతివనాలలో, సర్వైవల్ మొక్కలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఫేస్-1,2 మొక్కలకు జియో ట్యాగింగ్, గ్రేడింగ్ చేయాలని, కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథ కానికి సంబంధించిన రిజిస్టర్లు, ఆడిట్ రిపోర్టులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట ఉపాధి కూలీలకు అని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. స్వచ్ఛభారత్ ద్వారా ఇప్పటివరకు 79,326 వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించడం జరిగిందని కొత్తగా ఇంకా ఎవరికైనా వ్యక్తిగత మరుగుదొడ్లు లేకపోతే 1776 వ్యక్తిగత మరుగుదొడ్లను మంజూరు చేయ డం జరిగిందని, అందుకు లబ్ధిదారుల ఆధార్ కార్డు వివరాలను అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సబ్సిడీ రుణాల లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవోలు తక్షణమే ఎంపికచేసి జిల్లాకు చేరవేయాలని ఆదేశించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వ్యవసాయం కోసం నమోదు చే సుకున్న లబ్ధిదారుల ఎంపిక చేసి జాబితాను జిల్లా ఎస్సీ కార్పొరేషన్‌కు అంద జేయాలన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు నమోదు చేసుకున్న లబ్ధిదారులను ఒకటి నిష్పత్తి మూడు ప్రకారం ఎంపిక చేసి మైనార్టీ సంక్షేమ శాఖ అందజేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా సబ్సిడీ రుణాలకై నమోదు చేసుకొని ఎంపీడీవో పరిధిలో పెండింగ్‌లో ఉన్న లబ్ధి దారుల జాబితాను వెంటనే ఆమోదించి అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్‌బాడీ) మను చౌదరి, డీఆర్‌డీవో నర్సింగ్‌రావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్‌లాల్, అడిషనల్ డీఆర్‌డీవో రాజేశ్వరి, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, డిప్యూటీ సీఈవో భాగ్యలక్ష్మి, డీఆర్‌డీవో ఏవో నటరాజ్, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

వ్యాపార సమయాలలో మార్పులు చేయాలి



నారాయణపేట టౌన్: నేటినుండి రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జిల్లాలోని ఎంఐఎం ముస్లిం నాయకులు గురువారం ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్న సందర్భంగా వ్యాపార సముదాయాలు బట్టల షాపు, హొటల్లు, కిరాణా షాపులు, పాన్ షాపులు అర్ధరాత్రి వరకు ప్రత్యేక సడలింపు ఇవ్వాలని ఎంఐఎం నాయకులు ఎస్పీకి వివిధ డిమాండ్లతో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం ఆదేశానుసారం రాత్రి 12 గంటల వరకు పండగ సమయంలో షాపులలో విధులు నిర్వహించుకోవచ్చు అని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఎంఐఎం కౌన్సిలర్ తఖి చాంద్, ఎంఐఎం జిల్లా ప్రెసిడెంట్ మైసూర్ ఖాదర్, షరీఫ్ ఖురేషి, ఎండీ తాహీర్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

ధన్వాడ: పాతపల్లి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు రూ. 5వేలు బహుమతి ఉగాది సంవత్సరం పురస్కరించుకున్న పాత పల్లి టోర్నమెంట్లో రెండు రోజులు క్రికెట్ టోర్నమెంట్లో 12 టీంలతో ఆడిన టీంకు ఫస్ట్ ప్రైజ్, సెకండ్ ప్రైజ్ ఆర్యే గెలుపొందిన విజేతలకు గ్రామ సర్పంచ్ కృష్ణ రూ. 5వేలు ఫస్ట్ బహుమతి, సెకండ్ బహుమతి రూ. 2500 రూపాయలు ఆర్యే టీంకు పీసీసెట్ టోర్నమెంట్‌కు దాత నర్సింహులు అందజేశారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

తాడూరు : మండల పరిధిలోని అంతారం గ్రామ యూపీఎస్ పాఠశాలలో గురు వారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపా ధ్యాయులు తోటి విద్యార్థులకు బోధనలు చేశారు. అనంతరం పాఠశాల వారో త్సవాలను ఘనంగా నిర్వహించి నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.శేషగిరి తెలిపారు. అనంతరం ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహు మతులు అంద జేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

గట్టు : మండల పరిధిలోని మాచర్లలో ఉగాది పండుగ సందర్భంగా ఎద్దుల పండ్ల గిరిక పోటీలను నిర్వహించారు. బోయ లక్ష్మన్న 1934 ఫీట్లు లాగి మొదటి బహుమతి 8000, బహుమతి దాత మైనార్టీ మండల అధ్యక్షుడు ఎం డీ అలీ, రెండో బహుమతి 1857ఫీట్లు బొంబాయి తిమ్మప్ప, బహుమతి దాత జంగిటి రమేష్ రూ. 5వేలు, మూడో బహుమతి 1618 ఫీట్లు లాగి చాకలి గోపాల్ మూడో బహుమతి దాత ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ వారు రూ. 3వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలోని మాజీ ఎంపీటీసీ నీలకంఠం, డాక్టర్ సురేష్, టీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, తొమ్మిదో వార్డ్‌మెంబర్ శశికళ, హుస్సేనీ, నరసింహులు, తాహిర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవ తెలంగాణ- నర్వ

గురువారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సిట్ విచారణ ఉన్న నేపథ్యంలో మక్తల్ నియోజకవర్గం నాయకులు ఒకటి శ్రీహరి ఆదేశాల మేరకు హైదరాబాద్ తరలి వెళ్లే కాంగ్రెస్ నాయకులను, మండల నాయకులను మండల కేంద్రంలో అరెస్ట్ చేశారు. రేవంత్ రెడ్డి ఈ మద్దతుగా వెళ్తున్న నాయకులను అరెస్టు చేయడం దారుణమని కాంగ్రెస్ నాయకులు మొండిపడ్డారు. అరెస్ట్ అయిన వారిలో డి కృష్ణారెడ్డి, శరణప్ప, నీరజ్, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వివేకవర్ధన్‌రెడ్డి, ఆటో అయ్యప్పరెడ్డి తదితరులు ఉన్నారు.



గర్భిణులు ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్



గర్భిణులు ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలని కలెక్టర్‌కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మక్తల్ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ జిల్లాలోని ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎంతో బలోపేతం చేయడం జరిగిందన్నారు. మక్తల్ మున్సిపాలిటీపరిధిలోని కృష్ణ, మాగనూరు మండలాలలో గర్భిణులు రాయచూరు, నారాయణపేట, మహబూబ్‌నగర్‌లకు ప్రసవాలకోసం వెళ్లి అవస్థలు పడుతున్నారని అందుకోసం ఏప్రిల్ 1నుంచి మక్తల్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రత్యేకమైన వైద్యుల బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆధునికంగా లేబర్ రూమ్ (డెలివరీ రూమ్)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నార్మల్ ప్రసవాలతోపాటు సిజేరియన్ ద్వారా ప్రసవాలు (అత్యవసర పరిస్థితులలో ప్రసవాలు) సుశిక్షితులైన ప్రభుత్వ వైద్యులు స్టాఫ్‌నర్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మక్తల్ మున్సిపాలిటీ మండల పరిధిలోని గర్భిణులకు కమ్యూనిటీహెల్త్ సెంటర్లలో ఏర్పాటుచేసిన సౌకర్యాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆశావర్కర్లపై ఉందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు వృథాతోపాటు ఆరోగ్యంపాడు చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం ఉంచి ప్రసవాలు చేయించుకోవాలని తెలిపారు.

పారదర్శకంగా విచారణ చేపట్టాలి



నవతెలంగాణ- ధరూర్

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని అరెస్ట్ చేయాలని విచారణ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం గద్వాల పాతబస్టాండ్‌లో నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు లేక ఉపాధికి దూరమై ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఈ పేపర్ లీ కేజీల వ్యవహారం రాష్ట్రంలోని లక్షలాదిమంది నిరుద్యోగులకు నిరాశ మిగిల్చిందని అన్నారు. పేపర్ లీకేజీకి కారకులైన ప్రతి ఒక్కరిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామితోపాటు జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ, ఉప్పేరు నరసింహ, నాయ కులు రామకృష్ణ, రాముడు, నరసింహ, మౌలాలి, మహేష్, ఎల్లప్ప, రామచంద్ర , సవారన్న, గోకారన్న పాల్గొన్నారు.

నర్సాయపల్లిలో అగ్నిప్రమాదం

నవతెలంగాణ- బల్మూరు

మండలంలోని నర్సాయపల్లిలో గురువారం పరిసర వ్యవసాయ పొలాల్లో మధ్యాహ్నం కరెంటు ట్రాన్స్ఫార్మ్ వద్ద షార్ట్ సర్క్యూట్ అయ్యి మం టలు చెలరేగడంతో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో గ్రామా నికి చెందిన రైతులకు సంబంధించి వ్యవసాయ పనిముట్లు కాలిబూడిద అయి నట్లు తెలిపారు. పొలాల్లో వాటర్ పైపులు, స్టాటర్ కేబుల్‌వైర్లు మంటలకు బూడిదైయ్యాయి. వాటి అంచనా రూ. 2 లక్షలు ఉంటుందన్నారు. మూడావత్ సాలి పొలంలో వరిగడ్డి, పైపులు 40స్ప్రింక్లర్ 15పైపులు, కేబుల్‌వైరు కాలి బూడిదైంది. రామావత్‌గోపాల్,20పైపులు, రామావత్ వెంకట్రాం, 20 పైపులు, కేతావత్ రాయుడు 20పైపులు సురేష్ 20పైపులు మంటల్లో కాలిబూడిదైయ్యాయి. బాధితుడిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరుతున్నారు.



భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

షహిద్ భగత్ సింగ్ వర్ధంతిని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో దామరగిద్ద మండల కేంద్రంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. భూపాల్ మాట్లాడుతూ.. స్వాతంత్ర ఉద్యమ కాలంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ 23 సంవత్సరాలకే ఉరితాడును ముద్దాడుతూ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశానికోసం ప్రాణాలు అర్పించారన్నారు. సామ్రాజ్యవాదం నుంచి విముక్తి చెంది దేశంలో సోషలిజం నిర్మించాలని కలలు కన్నారన్నారు. నేడు దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే వ్యక్తులను మేధావులను నిర్దాక్షణంగా చంపి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ మతోన్మాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపుని చ్చారు. అప్పుడే భగత్ సింగ్‌కు నిజమైన వారసులమని అన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో గురువారం పీవైఎల్, పీడీఎస్‌యూ సంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ వర్ధంతి స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు పోరాడుదమని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కే. కాశీనాథ్, పీడీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పి. రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పీడీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అధ్యక్షత వహించారు. దేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలా అవసరాన్ని ఉగ్గుపాల దశలోనే గుర్తించిన ఉద్యమకారుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ బక్క నరసప్ప, సీపీఎం మండల కార్యదర్శి గోపాల్, జోషి, ప్రకాష్, మల్లేష్, వీరప్ప, దామోదర్, బసప్ప, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: యువత భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జి రాజా అన్నారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాజు మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల స్ఫూర్తితో విద్యార్థులు యువకులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు రాజు, సీఐటీయూ నాయకులు మాలిక్‌భాషా, మహబూబ్‌బాషా, రామాంజనేయులు, మద్దిలేటి, దుబ్బన్న, శాంతన్న, తిమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ: భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవులు దేశం కోసం చేసిన త్యాగం మరువనిది అని పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ అన్నారు. మండలంలో ఖాన్ దొడ్డిలో గురువారం భగత్ సింగ్, సుకుదేవ్, రాజుగురుల వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవైఎల్ నాయకులు మల్లేష్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, అనంతరం మాట్లాడుతూ.. భగత్‌సింగ్ సుకుదేవ్ రాజ్ గురు దేశం కోసం చేసిన త్యాగం మరువనిదని, ఈ త్యాగమూర్తుల ఆలోచన విధానం అనుసరించి యువత దేశంలో జరుగుతున్న మతవిద్వేషాలకు ఉన్మాద దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తిమ్మప్ప, వెంకట రాములు, అశోక్, బి రాజు, సాంబశివ, హనుమేష్, తాయప్ప, జ్ఞానప్ప శ్రీనివాసులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

ఊట్కూర్: మండలంలోని బిజ్వార్‌లో గురువారం భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రదర్శన నిర్వహిస్తూ చౌరస్తాలో భగత్ సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ జి.సావిత్రమ్మ ,ఉపసర్పంచ్ పోర్ల నర్సింహులు, వార్డు సభ్యులు కే. మల్లేష్, గోవర్ధన్‌రెడ్డి, నాగేంద్రమ్మ దొబ్బలిలక్ష్మి, పీడీఎస్‌యూ పీవైఎల్, సంఘాల నాయకులు జిల్లా, ఉపాధ్యక్షుడు సిద్దు, సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ, డివిజన్ కార్యదర్శి సలీం పాల్గొన్నారు.

ధరూర్ : సీఐటీయూ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని కాపా డుకోవడానికి భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో బాలురు వసతిగృహంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు హలీం పా షా, హరీష్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి యువకులు పోరాడాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, రామకృష్ణ, వెంకటేశ్, చిన్న మౌలాలి, నర్సింహ, షఫీ, శేఖర్, వీరేంద్ర, గౌస్, హరినాథ్, పరమేష్, గణేష్, మల్లి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మాగనూరు: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు. అనంతరం ఆయన చిత్రపటానికి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజ్ గురు, సుక్‌దేవ్ వర్ధంతి స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు పోరాడుదామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శంకర్, రఘు, సాకేత్, సూర్య ప్రకాష్, నరేష్ పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం దగ్గర గురువారం భగత్ సింగ్, సుకుదేవ్, రాజ్ గురుల వర్ధంతి సందర్భంగా సీపీఎం నాయకులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంలోనే భారత మాతకు విముక్తి కలిగించే పోరాటంలో అమరులైన వీరులు భగత్‌సింగ్, సుఖదేవ్, రాజు గురులు అని వారు కొనియాడారు. నేటి యువతకు ఎంతో ఆదర్శమని వారు పేర్కొన్నారు. సీపీఎం గ్రామ కార్యదర్శి వీ. రవి, రాజేష్, కాకం లక్ష్మయ్య డి శివయ్య ఎండీ కాజా, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..



ఉండవెల్లిలో..



ధరూర్‌లో..



కోడేరులో..



మాగనూరులో..



కృష్ణలో..

పదోన్నతులు, బాధ్యతలు పెరుగుతాయి: ఎస్పీ

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



విధి నిర్వహణలో పదోన్నతి ఎంతో ఉత్సాహా నిస్తుందని అలాగే బాధ్యత పెరుగుతుందని ఎస్పీ ఎన్ వెంక టేశ్వర్లు అన్నారు. జిల్లాకు చెందిన 35 మంది కానిస్టేబుల్స్ హెడ్‌కా నిస్టేబుల్‌గా ప్రమోషన్లు పొంది పీటీసీ కరీం నగర్‌లో 45 రోజులు హెడ్‌కానిస్టేబుల్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం పేట ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో పదోన్నతి పొందడం ఎంతో ఉత్సాహం ఇస్తుందని అలాగే పదోన్నతితో పాటు బాధ్యత పెరుగుతుందని తెలిపారు. విధి నిర్వహణలో సమయపాలన క్రమశిక్షణ తప్పకుండా కలిగి ఉండాలన్నారు. పోలీసులు సమయం దొరికినప్పుడు ప్రతిరోజూ వ్యాయామం వాకింగ్ యోగాధ్యానం చేసి ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సమయం దొరికినప్పుడు ఫ్యామిలీతో సరదాగా గడపాలని ముందస్తు ఆరోగ్య రక్షణ కొరకు హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణయ్య, జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లకు చెందిన హెడ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

నవతెలంగాణ - అయిజ

మండలంలోని చిన్న తాండ్రపాడులో గురువారం శ్రీ సత్యం మాంబ కల్యాణ మహోత్సవం పురస్కరించుకుని రైతు సంబరాలు ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీఎం అబ్రహం హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అలయ అభివృద్ధికి తనవంతు సాయంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ ఎస్ నాయకులు అజయ్, అన్న సేవా దళం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



అచ్చంపేట రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కె. సుధాకర్‌లాల్ కోరారు. గురువారం అచ్చంపేట మండలంలోని పుల్జాలలో ఏర్పాటుచేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని పుల్జాలలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అకస్మిక తనిఖీచేసి లబ్దిదారులతో మాట్లాడి క్యాంప్ రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య సిబ్బందికి సూ చించారు. అనంతరం క్యాంప్ రికార్డులకు పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడి అర్హులైన వారికి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎచ్ఎం, డీపీవో రేణయ్య, క్యాంప్ వైద్య అధికారి డా.బిక్కు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఎం జన చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - బల్మూరు



మండలంలోని కొండనాగులలో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఈ నెల 28న జిల్లా కేంద్రంలో జరిగే జనచైతన్య యాత్రను జయ ప్రదం చేయాలని సీపీఎం మం డల కార్యదర్శి ఎం శంకర్ నాయక్ కోరారు. సమావేశం అనంతరం పోస్టర్ ఆవిష్క రణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరే కిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ జనచైతన్య యాత్ర జిల్లా కేంద్రానికి వస్తుందని, ఈ ప్రాంతంలో ఉండే కార్మికులు, రైతులు కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువకులు అత్య ధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి భాస్కర్, సీపీఎం నాయకులు గంగయ్య, లక్ష్మయ్య, శంకరయ్య, రమేష్, భాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.